

బతుకమ్మ చీరెలతో మహిళలు



43వ డివిజన్‌లో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న మంత్రి గంగుల

# పండుగలను సంతోషంగా జరుపుకోవాలి

■ మంత్రి గంగుల కమలాకర్
■ నగరంలో బతుకమ్మ చీరెల పంపిణీ

కార్పొరేషన్, అక్టోబర్ 5 : బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్నదని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం నగరంలో పలు డివిజన్లలో అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పండుగలకు అధిక ప్రాధాన్యమిస్తున్నదని చెప్పారు. పేదలు తమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని కొత్త బట్టలు, చీరెలు కానుకగా అందిస్తున్నదని వివరించారు. ఇందులో భాగంగా పేదింటి మహిళలకు కానుకగా బతుకమ్మ చీరెలను అందిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్‌ఎస్ నగరాధ్యక్షుడు హరిశంకర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ముందస్తు బతుకమ్మ సంబురాలు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 5 : వావిలాలపల్లి అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్ట్స్‌లో బతుకమ్మ పండుగను ముందస్తుగా నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. మన రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగను నిర్వహించుకోవడం మన ఆనవాయితీ అన్నారు. 150 మంది విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై పాఠశాలలో పండుగ ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న నరేందర్ రెడ్డి, విద్యార్థులు

# ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు

■ మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి
■ పెద్దమ్మతల్లి దేవాలయానికి రూ.10లక్షలు
■ ఎల్లమ్మ దేవాలయానికి రూ.10 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు రూ.5లక్షలు మంజూరు
■ ఆలయ నిర్మాణాలకు భూమిపూజ



చిన్నకోమటిపల్లిలో పెద్దమ్మతల్లి దేవాలయానికి భూమి పూజ చేస్తున్న మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

ఇల్లందకుంట, అక్టోబర్ 5: ప్రతి పక్షాల మాటలు నమ్మవద్దని శాసన మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం చిన్నకోమటిపల్లిలో పెద్దమ్మ తల్లి దేవాలయానికి రూ.10 లక్షలు, రేణుకా ఎల్లమ్మ దేవాలయానికి రూ.10 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు మంజూరు కాగా, భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించాచు. అనంతరం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కులసంఘాలు, దేవాలయాలకు పెద్ద పీట వేస్తున్నదన్నారు. వచ్చే ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బూటకపు మాటల తో మాయ చేయాలని చూసే ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఇక్కడ సర్పంచ్ సరోజన– నాగయ్య, ఉపసర్పంచ్ చుక్క రవి, మాజీ సర్పంచ్ కుమార స్వామి, మాజీ వైస్ ఎంపీపీ చుక్క రంజిత్, మున్సిపల్ మాజీ చైర్మన్ రామస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణరావు, ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు రమేశ్, గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర మొండయ్య, బీఆర్‌ఎస్ నాయకులు దేశిని కోటి, రాజిరెడ్డి, చంద్రమౌళి, వీరయ్య, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.



కుల సంఘాల భవన నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రసమయి

## అల్గునూర్‌ను మరింత అభివృద్ధి చేస్తా

■ ఎమ్మెల్యే రసమయి బాలకృష్ణ
■ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 5 : అల్గునూర్‌ను మరింత అభివృద్ధి చేసి, ప్రజలకు అండగా ఉంటానని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హామీ ఇచ్చారు. కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అల్గునూర్‌లో పలు కుల సంఘాల కమ్యూనిటీ హాళ్లకు కార్పొరేటర్ సల్ల శారదారవీందర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు నాయకులు, యువకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గౌడ, ముదిరాజ్, మాల మాదిగ, యాదవ, రజక, ఎరుకల కుల సంఘాల కమ్యూనిటీ భవనాలకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. తిమ్మాపూర్ మండలంలోని అల్గునూర్ కార్పొరేషన్‌లో విలీనమై ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. మున్ముందు మరింత అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇక్కడ కేడీసీసీబీ డైరెక్టర్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు జాప శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అంజయ్య, దాసం కమలాకర్, సల్ల మహేందర్, చిల్ల పరశురాములు, పడాల రమేశ్, జాప రాఘవరెడ్డి, జాప రవీందర్‌రెడ్డి, కంది రాంచంద్రారెడ్డి, జాప లక్ష్మారెడ్డి, శాస్వాడ శ్రీకాంత్, కుల సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



మాట్లాడుతున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కలెక్టరేట్, అక్టోబర్ 5: జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీసీ చార్జెస్, ఎల్‌ఆర్‌ఎస్, ఇంటింటా చెత్తసేకరణ, వర్మి కంపోస్ట్, వంద శాతం టాక్స్ కలెక్షన్, పబ్లిక్ ఇన్‌స్టిట్యూట్‌ల క్లీనింగ్‌పై ఎంపీవో, డీఎల్పీవో, విద్యుత్ అధికారులతో సమీక్షించి మాట్లాడారు. గ్రామపంచాయతీల్లో వీధిలైట్లు, మంచినీటి సరఫరా సక్రమంగా జరగాలని , వారంలోగా అన్ని గ్రామ పంచాయతీల్లో వందశాతం టాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని, కరెంట్ బిల్లులు బాకీ లేకుండా చెల్లించాలని సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా గ్రామాల్లో గతంలో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు కలిగి రూ. వెయ్యి చెల్లింపులు చేసిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్యపనులు నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల హాజరు ప్రతి రోజు ఉదయం 9 గంటల్లోగా డీఎస్‌ఆర్ యాప్ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. మండల పంచాయతీ అధికారులు వారానికి 4 గ్రామపంచాయతీలు తనిఖీ చేసి, సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీపీవో వీరబుచ్చయ్య, డీఎల్పీవోలు, ఎంపీవోలు, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారమే లే అవుట్లకు అనుమతులివ్వాలి

■ సుడా అధికారుల సమీక్షలో చైర్మన్ జీవీ రామకృష్ణారావు

కార్పొరేషన్, అక్టోబర్ 5 : నిబంధనల ప్రకారమే లే అవుట్ల అనుమతులు ఇవ్వాలని సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుడా వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ మాట్లాడారు. సుడా పరిధిలో లే–అవుట్‌ల అనుమతుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలన్నారు. సుడా పరిధిలో నగర సుందరీకరణ, వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్లు, ట్యాంక్ బండ్ నిర్మాణాలకు రూ.7.13 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ప్రస్తుతం రూ.15 కోట్లతో సాగుతున్న పనుల్లో నాణ్యతాలోపం లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. సుడా పరిధిలోని గ్రామాల నుంచి ఎల్‌ఆర్‌ఎస్ కింద 15569 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ప్రారంభమైందన్నారు. కార్యక్రమంలో సుడా సభ్యులు చీటి రాజేందర్‌రావు, మంద రమేశ్, చిగిరి శోభ, తోట మధు, వొళ్లాల శ్రీనివాస్, వంగర రవీందర్, కాటం సురేశ్, తిరుపతి నాయక్, సుడా అధికారులు నాగమల్లేశ్వర్‌రావు, కిష్టప్ప, విద్యాసాగర్, వెంకటేశం, సత్తయ్య, ఆంజనేయులు, రింషా తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని సుడా కార్యాలయంలో సుడా చైర్మన్ రామకృష్ణారావును హుజూరాబాద్ నియోజకవర్గ యాదవ సంఘం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు నాగరపు సత్యనారాయణ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన రవియాదవ్, ఇల్లందకుంట మండలాధ్యక్షుడు గడ్డి రాముల యాదవ్, జమ్మికుంట మండలా అధ్యక్షుడు గిరవెన శ్రీనివాస్ యాదవ్, వీణవంక మండలాధ్యక్షుడు మర్రి స్వామి యాదవ్, కమలాపూర్ మండలాధ్యక్షుడు పోతరబోయిన రాజయ్య యాదవ్, హుజూరాబాద్ మండలాధ్యక్షుడు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, బబ్బురి రాజమౌళి యాదవ్, రాజయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న సుడా చైర్మన్

### బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా తిరుపతి వంగల, S/o. వెంకన్న, R/o. వాసవినగర్, వేములవాడ టౌన్ & మం||, రాజన్న సిరిసిల్ల జిల్లా గారు కరీంనగర్‌లోని ఆరెపల్లి రెవన్యూ గ్రామంలో సర్వే నెం. 311, ప్లాటు నెం. 37, విస్తీర్ణం 130 చ.గ.లలో గృహనిర్మాణం చేయుటకు లోను నిమిత్తము "LIC HOUSING FINANCE LTD" కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ తిరుపతి వంగల గారు ఇట్టి ప్లాటును పింగిలి మహేందర్‌రెడ్డి, S/o. లింగారెడ్డి, R/o. హౌజింగ్‌బోర్డ్ కాలనీ, ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 6439/2023 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 4963/2002 పోయినదని తిరుపతి వంగల గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటుపై గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (15) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో "LIC హౌజింగ్ ఫైనాన్స్ లి " కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడు కాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్,** అడ్వకేట్ TS/138/1995
ఫ్లాట్ నెం. 303, శ్రీ సాయి ఎవెన్యూ, ముకరంపుర,
కరీంనగర్. సెల్: 9666077777 / 91414 99999